ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలివిగా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు



TGTEL/25/A1132

మానవాళికి

# జనం వార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..





'జనం వార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889



మేడ్చల్ | ఆదివారం | 05.04.2026 | సంపుటి : 1 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : 2/- | ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్


## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**

**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు**



వరంగల్,ఏప్రిల్4 : తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను

-మిగతా 2 లో..

## కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం**

**తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**

**ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు.**



హైదరాబాద్, ఏప్రిల్ 4 : పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను

-మిగతా 2 లో..

## బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి

**బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే**

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్4 : బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా

-మిగతా 2 లో..



## అమెరికాకు గట్టి షాక్

**ఒకే సమయంలో రెండు యుద్ధవిమానాలు కూల్చిన ఇరాన్**

ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అమెరికాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఒకే రోజు అగ్రరాజ్యానికి చెందిన రెండు యుద్ధ విమానాలను ఇరాన్ కూల్చేసింది. మరో రెండు హెలికాప్టర్ల పైనా దాడి చేసింది. ఈ ఘటనల్లో ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడగా.. మరో పైలట్ గల్లంతయ్యారు.

-మిగతా 06 లో..



## లీటర్ పెట్రోల్‌పై రూ.80 తగ్గింపు..

**పాక్ కీలక నిర్ణయం**

06

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం**

**కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలయ్యిందని, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పథనంథిట్టలోని తిరువళ్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన.. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయని వస్తోన్న వాదనలు అవాస్తవమన్నారు.**

**జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు.**



తిరువనంతపురం, ఏప్రిల్ 4 : తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు

-మిగతా 2 లో..

02

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి

**పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక**

**క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక**

**రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు.



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| పారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹62

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

**అందుకే తనపై సిఐడి విచారణ**

**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్4 : ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల

-మిగతా 2 లో..

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్

**ఆరు గ్యారంటీలపై చర్చకు సిద్ధమా?**

**కేరళ మీడియా వచ్చి తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి**

**: కేంద్ర మంత్రి బండి సంజయ్**



02



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**బావిలోకి దూసుకెళ్లిన కారు**

**ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**

ముంబై, ఏప్రిల్ 4 : మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే

-మిగతా 2 లో..



## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటిపేజీ తరువాయి)

రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్టాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరు-స్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా గెలుపొందారు.

# బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.



ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్టాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్

కరీంనగర్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్దాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్డుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డుకుంటాం. బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు.

## రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

**గుంటూరు, ఏప్రిల్ 4 :** నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. ఏపీలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద బైక్ అదుపు తప్పి లారీ కిందపడటంతో వృద్ధ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామానికి చెందిన అంజయ్య(63), కోటేశ్వరమ్మ(60) దంపతులు ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు బైక్ పై పిడుగురాళ్ల వైపు బయలుదేరారు. సత్తెనపల్లిలోని తాలూకా సెంటర్ వద్దకు చేరుకోగానే బైక్ ఒక్కసారిగా అదుపు తప్పింది. ఆ సమయంలో పక్కనే వెళ్తున్న లారీ కిందకు బైక్ దూసుకుపోవడంతో, లారీ చక్రాలు వారిపై నుంచి వెళ్లాయి. తీవ్ర గాయాల పాలైన అంజయ్య, కోటేశ్వరమ్మలు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పర్చూరు తహశీల్దార్ బ్రహ్మయ్య ప్రయాణిస్తున్న కారు మోపెడ్‌ను ఢీకొట్టిన ఘటనలో.. ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పసుమర్తి గ్రామ సమీపంలోని నూతన నేషనల్ హైవేపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వనపర్తి గ్రామానికి చెందిన సుధాకర్ స్థానిక కోల్డ్ స్టోరేజ్‌లో పనిచేస్తున్నాడు. శనివారం పని ముగించుకుని తన బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తుండగా, పసుమర్తి హైవే వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన తహశీల్దార్ కారు సుధాకర్ వాహనాన్ని ఢీ కొట్టింది. సుధాకర్ టూవీలర్‌ను కారు సుమారు 300 అడుగుల మేర ఈడ్చుకుపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందారు. చిలకలూరిపేట పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**వరంగల్, ఏప్రిల్ 4 :** మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేనకోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపౌ ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

### బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక

**మంచిర్యాల, ఏప్రిల్ 4 :** ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులు మా కాన్వాయ్?పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్‌దని విమర్శించారు. బాల్క సుమన్ మాదిరిగా బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేం ఎప్పుడు చేయలేదు.. భవిష్యత్‌లో కూడా చేయబోమని పేర్కొన్నారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు. గత ఎన్నికల్లో సుమన్ తమను బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని.. మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఈసారి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని.. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్?గా ఎన్నికైన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- బాస్‌ల పేరుతో హానీకరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక





**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్‌ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్‌ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## సింగరేణి కార్మికులకు శుభవార్త



### సహజరణానికి కూడా 10లక్షల బీమా

**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

### స్తంభాన్ని ఢీకొన్న కారు : ఒకరు మృతి

**పెద్దపల్లి, ఏప్రిల్ 4 :** గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

- వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
- ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం

**పెద్దపల్లి, ఏప్రిల్ 4 :** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ప్లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం
- ఎన్నిక సందర్భంగా జోగురామన్న మౌజ్ అరెస్ట్




**నిర్మల్, ఏప్రిల్ 4 :** ఖానాపూర్ చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇదిలావుంటే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి చేశారు. గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.



## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపించింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగడంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్4 :** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## పాత కక్షలతో హత్య

### ప్రమాదంగా చిత్రీకరించే యత్నం

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 :** పాత కక్షలు ఓ వ్యక్తి ప్రాణాలు తీశాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని ప్రత్యర్థులు టిప్పర్‌తో ఢీకొట్టి హతమార్చారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భూతగాదాల విషయంలో పాత లక్షలుండటంతో మహేష్ అనే వ్యక్తిని కారులో ప్రయాణిస్తుండగా.. ప్రత్యర్థులు టిప్పర్ ఢీ కొట్టారు. అనంతరం ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. భూ తగాదాలకు సంబంధించి అడ్డు వస్తున్నాడని మహేశ్‌ను ప్రత్యర్థులు దాడి చేసి చంపినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గోదావరిలో ముగ్గురు యువకుల గల్లంతు

**కోనసీమ, ఏప్రిల్ 4 :** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక వద్ద ఘోర విషాదం చోటుచేసుకుంది. గోదావరి నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. అందులో ఒకరి మృతదేహం లభించగా.. మిగిలిన వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రాజమహేంద్రవరం జాంపేటకు చెందిన షేక్ బిలాల్(27), షేక్ సుల్తాన్ (20), మహ్మద్ అర్షద్ (18) పని నిమిత్తం బొబ్బర్లంకకు వెళ్లారు. అయితే, అక్కడ స్నానం చేసేందుకు గోదావరిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేక పోవడంతో నదిలో కొట్టుకుపోయారు. గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ నదిలో కొట్టుకుపోయారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా కాసేపటికి షేక్ బిలాల్ మృతదేహం లభించింది. షేక్ సుల్తాన్, మహ్మద్ అర్షద్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, షేక్ సుల్తాన్ బీటెక్ చదువుతుండగా.. మహ్మద్ అర్షద్ ఇంటర్ చదువుతున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తమ వారు నదిలో కొట్టుకుపోయారని తెలుసుకుని బాధిత కుటుంబాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.

## భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

### కుట్రదారులు నలుగురి అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 :** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు.

## అమిత్ షా పర్యటనలో ఘర్షణ

### డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 :** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్దార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

## బైక్ ప్రమాదంలో ఇద్దరి మృతి

### కుటుంబాల్లో తీరని విషాదం

**జగిత్యాల,ఏప్రిల్4 :** ఒక్కగానొక్క కొడుకులు అల్లారు ముద్దుగా పెంచారు. బైక్ కావాలంటే కొనిచ్చారు. కానీ ఆ బైకే వారి ప్రాణాలు తీస్తుందని ఆ తల్లిదండ్రులు ఊహించలేదు. జగిత్యాల జిల్లాలో జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు చనిపోవడం తీవ్ర విషాదం మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల శివారులో జరిగింది ఈ ప్రమాదం. రోడ్డుపై ఆగి ఉన్న లారీని బైక్ వెనుక నుంచి ఢీకొటడంతో ఆదిత్య అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో యువకుడు విగ్నేష్ తీవ్రంగా గాయపడ్డాడు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలోనే మృతి చెందాడు. పెగడపల్లి నుండి కోరుట్ల సమీపంలో ఫంక్షన్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. మృతులు ఇద్దరూ తమ కుటుంబాలకు ఒక్కగానొక్క కొడుకులు. కుమారుల మృతితో కన్నతల్లుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## సంపాదకీయం

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి!



**రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ.. ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ది సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ది, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.**

గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ది విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ది చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ది చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది.

ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్దికావచ్చు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ది చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ది చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ది సౄాధ్యం కాగలదు.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 4 :** రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.ఖ

## ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**



**పల్నాడు, ఏప్రిల్ 4 :** దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



## జగన్‌ను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు

- అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా
- ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే : భాను ప్రకాశ్

**తిరుపతి, ఏప్రిల్ 4 :** వైసీపీని ఏపీ ప్రజలు చీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చితే.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ చేష్టలను ఏపీ ప్రజలు చీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళుతోందన్నారు. 2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీలతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు.

## 28 జిల్లాలతో కొత్తగా ఏపీ మ్యాప్ విడుదల

**అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తిపు**

**అమరావతి, ఏప్రిల్ 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు.



## ఘనంగా ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన హరివర్ధన్ రెడ్డి**

**నాగారం, ఏప్రిల్ 4 (జనం వార్త) :** నాగారం డివిజన్ పరిధిలోని శ్రీ వేంకట మరకత చంద్రమౌళిశ్వర హనుమాన్ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ బ్రహ్మోత్సవాలకు టిపిసిపి సీనియర్ అధికార ప్రతినిధి,మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వెంకట మరకత చంద్రమౌళిశ్వర హనుమాన్ దయదాక్షిణ్యంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గూడూరు ఆంజనేయులు గౌడ్ అతిథులకు శాలువాను కప్పి ఘనంగా సన్మానించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు,శ్రీనివాస్ గౌడ్,అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నంరాజు సతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ వివాహాలను యువత ప్రోత్సహించాలి

**కరీంనగర్, ఏప్రిల్ 4:** నేటి యువత ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజులు కోరారు. ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో, సీపీఐ జిల్లా సమితి సహకారంతో పద్మనగర్‌లోని ఇందిరాభవన్‌లో నిర్వహించిన కామ్రేడ్ విజేత -- ప్రీతమ్‌ల వివాహానికి వారు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజం కంప్యూటర్ యుగంలో ముందుకు సాగుతున్న ఈ కాలంలో ఆడంబరాలకు పోకుండా, ఉద్యమాల్లో కలిసిన వారు పరస్పరం అర్థం చేసుకుని ఆదర్శంగా వివాహం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఆదర్శ వివాహాలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తాయని, అనవసరపు పెళ్లి ఖర్చులను తగ్గించడంలో ఇవి దోహదపడతాయని అన్నారు. రానున్న తరాలకు మంచి మార్గం చూపించే విధంగా యువత ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి వివాహాలు జరగడం సంతోషకరమని, యువత ఈ దిశగా ఆలోచించాలని వారు పిలుపునిచ్చారు.



## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడికి ఘన సన్మానం

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మీర్పేట సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా కార్యదర్శి ఉప్పల రవీందర్ గుప్తా మంచన శుభం బడంగ్ పేట అధ్యక్షులు తోనుప్పులూరి శ్రీనివాసు గుప్తా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి తో కలిసి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాళ్ల శ్రీనివాసగుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షుడిగా ఎన్నికైన మంచన ప్రేమ్ కుమార్ వారి సేవలు విస్తృతం చేయాలని కోరారు.



## నవార్ మల్లారెడ్డి సహకారంతో కాలనీ క్లీన్

**అల్మాస్ గూడలోని న్యూ మధురాపురి కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, పెరుమాండ్ల నవీన్ రెడ్డి, ముక్తా రేవంత్**

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 4:** న్యూ మధురాపురి కాలనీలో ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికైన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగా ఈసారి ఘనంగా వినాయక చవితి, యువతి యువకులకు క్రీడల పోటీలు శ్రీరామనవమి, పండుగలను ఘనంగా నిర్వహించేందుకు అదే విధంగా తాజాగా కాలనీలో అపరిష్కృతంగా ఉన్న గుడి వెనక భాగంలోని ఖాళీ ప్రదేశం పిచ్చి మొక్కలతో, నిర్మాణ వ్యర్థాలతో, చెత్త తో నిండి ఉన్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవారు మల్లారెడ్డి సహకారం, కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తాడూరి వెంకటరమణ, కోట్ల అశోక్ నాయుడు, అందించిన సహకారం మరువలేనిదని, న్యూ మధురాపురి కాలనీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ నవీన్ కుమార్, ముక్తా రేవంత్ లు తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థులకు అండగా నిలవాలి

- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- ఘనంగా మేధో దివ్యాంగుల పాఠశాల 36వ వార్షికోత్సవం



**మానకొండూర్, ఏప్రిల్ 4:** మానవ సేవే మాధవసేవ అని, ముఖ్యంగా మానసిక--శారీరక వైకల్యం కలిగిన విద్యార్థులకు సేవ చేయడం ద్వారా గొప్ప ఆత్మసంతృప్తి లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మా నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మరియు ట్రస్ట్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జన్యు లోపాలతో మేధోపరమైన వెనుకబాటుతనం కలిగిన బాలబాలికల కోసం ముందుచూపుతో పాఠశాల స్థాపించడం గొప్ప విషయమ న్నారు. ఈ పాఠశాల చుట్టుపక్కల ప్రజలకు దేవాలయంలా మారిందని తెలిపారు. ఇక్కడి విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని దేవుళ్లతో సమానంగా అభివర్ణించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పాఠశాలను సందర్శించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.50 లక్షలు కేటాయించిందని గుర్తుచేశారు. అక్కడి ఒక విద్యార్థి విస్తరాకుల తయారీ ద్వారా రోజుకు రూ.500 సంపాదిస్తూ రూ.3 లక్షలు పొదుపు చేసుకోవడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1990లో ప్రారంభమైన ఈ పాఠశాలలో తాను 1996లో ట్రస్ట్ సభ్యుడిగా చేరినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి రెండు ఎకరాల భూమిని కేటాయించుకున్నట్లు గుర్తుచేశారు. 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత రూ.25 లక్షలతో భవనాల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు.

సోషల్ వెల్ఫేర్ శాఖ సహకారంతో రూ.26 లక్షల విలువైన బస్సు అందిందని, మంత్రులు, దాతలు కూడా సహకారం అందిస్తున్నారని వివరించారు. పాఠశాలలో 18 ఏళ్లు పైబడిన విద్యార్థులకు స్వయం ఉపాధి కోసం కొవ్వొత్తులు, విస్తరాకులు, సబ్బులు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను బట్టి స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, వ్యక్తిత్వ నైపుణ్యాలు, యోగ వంటి శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 127 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 77 మంది వసతిగృహంలో, 50 మంది డే స్కాలర్లుగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి పంపిన సందేశాన్ని జీఎం సాల్మన్ రాజ్ చదివి వినిపించారు. ఉపాధ్యాయ సంఘం నేత సదానందం గౌడ్ జిల్లాకు ఒక ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్డీవో మహేశ్వర్ సిబ్బందిని అభినందించగా, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ రెడ్డి తన సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం అతిథులను సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్, జర్నలిస్ట్ శేఖర్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర గురుకులంలో ర్యాగింగ్ రచ్చ

- విద్యార్థి గోడ దూకి పోలీస్ స్టేషన్‌కు పరుగు
- తల్లిదండ్రులను అడ్డుకున్న సిబ్బంది
- ప్రిన్సిపల్‌పై ఆగ్రహం



**కరీంనగర్, ఏప్రిల్ 4:** కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో ర్యాగింగ్ భూతం పడగ విప్పింది. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు, 9వ తరగతి విద్యార్థులపై దారుణంగా దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం రాత్రి 11 గంటల నుంచి దాదాపు మూడు గంటల పాటు సుమారు 20 మంది 10వ తరగతి విద్యార్థులు, "రెస్పెక్ట్ ఇవ్వడం లేదంటూ" జూనియర్లను చితకబాదినట్లు బాధితులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి తాళలేక పాఠశాల గోడ దూకి పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌కు పరుగెత్తి వెళ్లడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇంత పెద్ద ఘటన జరుగుతున్నప్పటికీ, విధుల్లో ఉన్న గణిత ఉపాధ్యాయుడు, నైట్ వాచ్‌మన్ స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ ఘటనను బయటకు రాకుండా పాఠశాల యాజమాన్యం ప్రయత్నించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం విద్యార్థులు జరిగిన విషయాన్ని ప్రిన్సిపల్‌కు తెలిపినా, సరైన చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించకపోవడం కూడా నిర్లక్ష్యంగా భావిస్తున్నారు.

### తల్లిదండ్రుల ఆగ్రహం

సమాచారం అందుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోగా, వారిని లోపలికి అనుమతించకుండా సిబ్బంది తాళం వేయడం ఉద్రిక్తతకు దారితీసింది. "పిల్లలు గాయపడితే లోపలికి రానివ్వకపోవడం ఏమిటి?" అంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యంపై తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పిల్లలను బడికి పంపబోమని హెచ్చరించారు. గాయపడిన విద్యార్థులను గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

### అధికారుల విచారణ

ఘటనపై తహసీల్దార్ రజిత, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఎంపీవో ప్రత్యూష, పోలీసు అధికారులు విచారణ చేపట్టి విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.




## పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి


**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**


**ములుగు జిల్లా, ఏప్రిల్ 4:** జిల్లాలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ మహేందర్ జి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని తేమ శాతం కొలిచే పరికరాలు బరువుతూకం యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఓ పి ఎం ఎస్ ద్వారా వెంటనే నమోదు చేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు షెడ్లు విశ్రాంతి సౌకర్యాలు కల్పించి రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ముందస్తు చర్యలలో భాగంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైసల్ హుస్సేని డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డీజీఎంను కోరిన రంగమోహన్

**సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన డీజీఎం**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 4, (జనం వార్త) :** కేపీహెచ్ బి కాలనీ మూడవ రోడ్డులో డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతుందని స్థానికులు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కెపిహెచ్ బి హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటిపల్లి రంగమోహన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన రంగమోహన్ వాటర్ వర్క్స్ డీజీఎం త్రినాథ్ కు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యపై స్పందించిన వాటర్ వర్క్స్ డీజీఎం త్రినాథ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగమోహన్ మాట్లాడుతూ స్థానికంగా ఏలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి స్థానిక సమస్యలను త్వరిత గతిన పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.







## సహస్రకళాభిషేకం, మహా కుంభాభిషేకాలు ఘనంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచనలు**

**అశ్వారావుపేట,ఏప్రిల్ 4:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో త్వరలో నిర్వహించనున్న సహస్రకళాభిషేకం, మహా కుంభాభిషేక మహోత్సవాల ఏర్పాట్లపై శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. శ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి, తాగునీరు, పార్కింగ్, రవాణా వంటి సౌకర్యాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. దేవస్థానం ప్రతిష్టను పెంచే ఈ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆలయ నిర్వాహకులు, అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనం వార్త



## లీటర్ పెట్రోల్‌పై రూ.80 తగ్గింపు..

### పాక్ కీలక నిర్ణయం

**ఇస్లామాబాద్ :** పశ్చిమాసియా ఘర్షణలు పలు దేశాల్లో ఇంధన సంక్షోభానికి దారితీస్తున్నాయి. దాంతో ఆయా దేశాలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెంచుతుండటంతో సామాన్యులపై భారం పడుతోంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతోన్న పాకిస్థాన్.. చమురు ధరలు పెంచి విమర్శల పాలైంది. దాంతో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ ధరను 80 పాకిస్థానీ రూపాయలు తగ్గిస్తూ రాత్రికి రాత్రే షరీఫ్ ప్రకటన చేయాల్సి వచ్చింది. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గురువారం పాక్ ఇంధన ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్‌పై 43 శాతం, హైస్పీడ్ డీజిల్‌పై 55 శాతం పెంపు ప్రకటించింది. దాంతో పెట్రోల్ ధర 458 పాకిస్థానీ రూపాయలకు పెరిగింది. హెచ్‌ఎస్‌డీ ధర 520 పీకేఆర్‌కు చేరింది. దీంతో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే శుక్రవారం అర్ధరాత్రి షరీఫ్ మాట్లాడుతూ.. "పెట్రోల్‌పై 80 పీకేఆర్ తగ్గిస్తున్నాం. దాంతో లీటర్ ఇకనుంచి 378 పీకేఆర్‌కే లభిస్తుంది. కనీసం ఒక నెల రోజుల పాటు ఈ ధరలో ఎలాంటి మార్పు ఉండదు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులే పెట్రోల్ ధరలు పెరుగుదలకు కారణం. అయితే వాటిని నియంత్రణలో ఉంచడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోంది" అని వెల్లడించారు. హెచ్‌ఎస్‌డీపై కూడా లెవీని తొలగించింది.



## భారత్ వస్తున్న ఇరాన్ చమురు నౌక చైనాకు మళ్లింపు

### అసలు కారణం ఇదే

**న్యూఢిల్లీ :** ఇరాన్ ముడిచమురును మనదేశానికి తీసుకువస్తున్న ఒక నౌక, ప్రయాణం మధ్యలో రూట్ మార్చి చైనాకు వెళ్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ గమ్యస్థానం మారడానికి చెల్లింపులు కారణమని వాటి సారాంశం. దీనిపై తాజాగా భారత పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ స్పందించింది. నౌక దారి మళ్లడానికి చెల్లింపులు కారణం కాదని స్పష్టం చేసింది. చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందో తెలియకుండానే కొందరు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంది. నిర్వహణపరమైన సౌలభ్యాలు, ట్రేడ్ ఆప్టిమైజేషన్‌లో భాగంగా కొన్నిసార్లు నౌకలు గమ్యస్థానాలు మార్చుకుంటాయని వివరించింది. కాగా.. భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు ట్యాంకర్ 'పింగ్ షన్' తన గమ్యస్థానాన్ని మార్చుకొని చైనా వైపు వెళ్తున్నట్లు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. వాస్తవంగా శనివారంనాటికి గుజరాత్‌లోని వడినార్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే మళ్లీ ఇప్పుడు చైనాలోని 'డోంగ్యింగ్' గమ్యస్థానంగా ఉందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "నౌకలోని ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్) ట్రాన్స్‌పాండర్ చూపిస్తున్న గమ్యస్థానమే అంతిమమని చెప్పలేం. ప్రయాణ సమయంలో అది ఎప్పుడైనా మారే అవకాశం ఉంటుంది" అని కొందరు పేర్కొన్న సంగతి తెలిసిందే. మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఇందులో దాదాపు 6,00,000 బ్యారెళ్ల చమురు ఉండొచ్చని సమాచారం. గతంలో భారత్.. ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా.. మే 2019 నాటికి అది రోజుకు 2,68,000 బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత, ఇరాన్‌పై అమెరికా ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో చమురు ధరలు తగ్గిద్దామన్న ఉద్దేశంతో ఇరాన్ చమురు కొనుగోళ్లపై ఆంక్షలను అగ్రరాజ్యం తాత్కాలికంగా (30 రోజుల పాటు) ఎత్తివేసింది. దీంతో 2019 తర్వాత మొదటిసారి ఇరాన్ నౌక భారత్ వైపు బయల్దేరినట్లు తొలుత ట్రాకింగ్ డేటా ప్రకారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో అది చైనా వైపు మళ్లడం చర్చనీయాంశమైంది.

'ధురంధర్' డైలాగ్‌తో ఆప్‌పై

## రాఘవ్ చడ్డా కౌంటర్



**న్యూఢిల్లీ :** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను తొలగించి.. ఆ స్థానంలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించిన విషయం తెలిసిందే. దీనిపై రాఘవ్ చడ్డా తాజాగా స్పందిస్తూ.. 'గాయపడ్డాను.. కాబట్టి మరింత దృఢంగా మారాను' అనే ధురంధర్ డైలాగ్‌తో ఆప్‌నకు కౌంటర్ ఇచ్చారు. ఆయన షేర్ చేసిన వీడియోలో.. ఇదంతా అనుకోకుండా జరిగినది కాదని పథకం ప్రకారమే పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారు తనపై మూడు ఆరోపణలు చేశారని..అందులో ఎటువంటి నిజం లేదని అన్నారు. ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేసినప్పుడు పార్టీ నేతలతో కలిసి బయటకు వెళ్లలేదనే ఆరోపణల్లో నిజం లేదని రాఘవ్ చడ్డా పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా తీసుకువచ్చిన తీర్మానంపై తాను సంతకం చేయడానికి తిరస్కరించాననేది కూడా సత్యదూరమన్నారు. మోదీకి భయపడి.. ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నానని తమ పార్టీ నేతలు అంటున్నారని.. ఏ విషయంలో భయపడ్డానో చెప్పాలని సవాలు విసిరారు. జీఎస్టీ, పంజాబ్ నీటి సమస్యలు, భారత రైల్వేలో ఇబ్బందులు వంటి అనేక సమస్యలను సభలో లేవనెత్తానని అన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వంతో పోరాడడానికి పార్లమెంట్‌కు వెళ్లానని.. అంతేకానీ అక్కడ గందరగోళం సృష్టించి, కుర్చీలు విరగ్గొట్టడానికి కాదని అన్నారు. ఈ ప్రశ్నలన్నిటికీ జవాబు చెప్పాలని ఆప్ నేతలను డిమాండ్ చేశారు. వారి చర్యలతో గాయపడ్డానని.. కాబట్టి మరింత దృఢంగా అయ్యానని అన్నారు.

## సైన్యంలోకి మీ ఉద్యోగులను నామినేట్ చేయండి

- సైన్యాన్ని బలోపేతం చేసేందుకు సన్నాహాలు
- కాంట్రాక్టు పద్ధతిలో భారీగా సైన్యాన్ని సమీకరణ



**రష్యా :** ఉక్రెయిన్‌తో నాలుగేళ్లుగా యుద్ధం కారణంగా దాదాపు 3.25 లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మళ్లీ తన సైన్యాన్ని బలోపేతం చేసేందుకు అధికారులు కాంట్రాక్టు పద్ధతిలో భారీగా సైన్యాన్ని సమీకరిస్తున్నారు. ఇందుకోసం రహస్య నియామకాలు జరుగుతున్నాయని.. సైనిక శిక్షణ తీసుకున్నవారే కాకుండా వివిధ వర్గాల పౌరులు కూడా రష్యన్ ఆర్మీలో చేరాలని అధికారులు ప్రజలను కోరుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. సైనిక సేవల కోసం ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలోని ఉద్యోగులను నామినేట్ చేయాల్సిందిగా పలు పెద్ద కంపెనీలు, వ్యాపార సంస్థలకు ర్యాజాన్ నగర గవర్నర్ రహస్య నోటీసులు పంపినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ వెల్లడించింది. కంపెనీల్లో పని చేసే ఉద్యోగులను సైనిక అభ్యర్థులుగా షార్ట్ లిస్ట్ చేసి, ఆ జాబితాను సెప్టెంబర్ 20లోగా తమకు పంపాల్సిందిగా ఆయన కోరినట్లు తెలిపింది. నోటీసు ప్రకారం.. సైన్యంలోకి ఎంపిక చేసే అభ్యర్థుల సంఖ్య కంపెనీ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. 150–300 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం రెండు పేర్లను, 300–500 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు మూడు పేర్లను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. 500 లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న సంస్థలు ఐదుగురిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలు పాటించని కంపెనీలకు పెద్ద మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సైనిక సమీకరణ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేసి, ఎంపిక చేసిన వారిని పోరాటానికి సిద్ధం చేయడానికి రష్యా మిలిటరీ, నేవీ కమాండర్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శిక్షణ పూర్తైన వెంటనే వారిని యుద్ధంలో భాగం చేసే అవకాశం ఉంది.

## అమెరికాకు గట్టి షాక్

### ఒకే సమయంలో రెండు యుద్ధవిమానాలు కూల్చిన ఇరాన్



**ఇరాన్ :** ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అమెరికాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఒకే రోజు అగ్రరాజ్యానికి చెందిన రెండు యుద్ధ విమానాలను ఇరాన్ కూల్చేసింది. మరో రెండు హెలికాప్టర్ల పైనా దాడి చేసింది. ఈ ఘటనల్లో ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడగా.. మరో పైలట్ గల్లంతయ్యారు. అమెరికాకు చెందిన ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగల్ విమానాన్ని ఇరాన్ శుక్రవారం దాడి చేసి కూల్చేసింది. ఇందులో ఓ పైలట్, వెపన్ సిస్టమ్ అధికారి ఉన్నారు. వీరిలో ఒకరిని రక్షించామని, మరొకరి కోసం గాలింపు కొనసాగుతోందని అమెరికా, ఇజ్రాయెల్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అటు హర్మూజ్ సమీపంలో ఏ–10 వార్‌థగ్ ఫైటర్ జెట్‌ను ఇరాన్ కూల్చేసింది. దీని శకలాలు కువైట్‌లో పడగా.. అందులోని పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ రెండు ఘటనలు దాదాపు ఒకే సమయంలో జరిగినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఇరాన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని ధ్వంసం చేశామని అమెరికా, ఇజ్రాయెల్ చెబుతోన్న వేళ.. ఈ ఘటనలు చర్చనీయాంశమయ్యాయి. అగ్రరాజ్యం అంచనాల కు మించి టెహ్రాన్ గగనతల రక్షణ వ్యవస్థలు పనిచేస్తు న్నాయని నిపుణులు చెబుతున్నారు. కాగా.. మొదటి యుద్ధ విమానంలో గల్లంతైన పైలట్ కోసం రెండు బ్లాక్‌హాక్ హెలి కాప్టర్లు గాలింపు చేపట్టాయి. వీటిపైనా ఇరాన్ దాడి చేసినట్లు అమెరికా అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే, ఇవి దాడి నుంచి త్రుటిలో తప్పించుకొని ఇరాన్ గగనతలం నుంచి బయటకు వచ్చేసినట్లు పేర్కొన్నాయి. ఈ ఘటనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సమాచారం ఇచ్చినట్లు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ తెలిపారు. ఏ–10 యుద్ధ విమానం కూలిన దృశ్యాలను ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

### మేం యుద్ధంలో ఉన్నాం: ట్రంప్

ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇలాంటి ఘటనలు దౌత్య చర్చలపై ప్రభావం చూపిస్తాయా? అని అడగ్గా.. "అలా ఎప్పటికీ జరగదు. ఇది యుద్ధం. మేం యుద్ధంలో ఉన్నాం. అలాగని ఇవి ఇరాన్‌తో చర్చలపై ప్రభావం చూపించవు" అని సమాధానమిచ్చారు.

## సీబీఎస్‌ఈ త్రిభాషా విధానంపై ఆగ్రహం

- ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది
- తమిళనాడు సీఎం స్టాలిన్ అభ్యంతరం



**చెన్నై, ఏప్రిల్ 4 :** 2026–27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సీబీఎస్‌ఈ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. ÷–రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోద యోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.



## హర్మూజ్ దాటిన 'గ్రీన్ శాన్వీ'..

### స్పందించిన ఇరాన్


**ముంబయి :** గల్ఫ్ నుంచి ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ'.. హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హర్మూజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్టు చేశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని.. స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది. 'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటివరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కుపైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

## యుద్ధం వేళ.. రాహుల్ గాంధీకి సీనియర్ల షాక్‌లు



**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, దేశంలో ఎల్పీజీ సరఫరాపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వాన్ని తరచూ విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు సీనియర్ నేతలు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చర్చలకు దారితీస్తున్నాయి. యుద్ధం విషయంలో సొంత పార్టీ నేతలు రాహుల్‌తో విభేదించడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ తీరుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధం గురించి కాంగ్రెస్ ఎంపీ రా హుల్ గాంధీ పలు సందర్భాల్లో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వాన్ని విమర్శి స్తున్నారు. "విదేశాంగ విధానం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు" అంటూ ఆరోపించారు. అయితే, దీనికి భిన్నంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా ఆనంద్ శర్మ, కమల్‌నాథ్ వంటి నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తపర్చడం చర్చనీయాంశమైంది. "విదేశాంగ విధానం విషయంలో కేంద్రం బాధ్యతాయుతమైన రాజనీతిని ప్రదర్శించింది" అని శశిథరూర్ 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. "పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై పడి అది సంక్షోభంగా మారకముందే భారత్ దౌత్యపరంగా వ్యవహరించిన తీరును అభినందిస్తున్నా. పరిణతి చెందిన ఆలోచనా విధానం, నైపుణ్యాలతో కూడిన పనితీరుని ప్రశంసిస్తున్నా" అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి ఆనంద్ శర్మ మోదీ(వీశీఱ) సర్కారును మెచ్చుకున్నారు. "దేశంలో ఎల్పీజీ,(స్రా+) పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల కొరత లేదు. ప్రజల్లో కొరత ఏర్పడిందన్న భయాందోళనల వల్లే సరఫరా ఆలస్యం అవుతోంది" అని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ రాసుకొచ్చారు. యుద్ధం విషయంలో కేంద్రం సరైన నిర్ణయాలే తీసుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

## ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సవాళ్లు భారత్‌ను పరీక్షించాయి: జైశంకర్




**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతోన్న అనేక సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ఇతర దేశాల నుంచే కాక, అంతర్గతంగా ఎదురైన ఎన్నో సవాళ్లను మన దేశం విజయవంతంగా ఎదుర్కొందని వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఐఐఎం రాయ్‌పుర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. "ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోంది. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయి. ప్రపంచంలో ఎన్నో దేశాల్లో కొరవడిన ఆశావాదం మన దగ్గర కనిపిస్తోంది. ఎందుకలా అని మీరు అడగొచ్చు. గత పది సంవత్సరాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. అందుకే రాబోయే పది సంవత్సరాలు, ఆ తర్వాత కూడా అలాంటి వాతావరణమే ఉంటుందనే విశ్వాసం కలిగింది. ఇదిలాఉంటే.. ప్రపంచంలోనే ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మనది కూడా ఒకటి. ఇటీవల మన సామర్థ్యాన్ని పరీక్షించిన ఎన్నో షాక్‌ల నుంచి విజయవంతంగా బయటపడ్డాం. అది ఎవరూ కాదనలేని విషయం. అలాగే ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న విస్తృత మార్పులకు అనుగుణంగా మన సామర్థ్యాలను పెంపొందించుకోవడం అతి ముఖ్యం" అని విద్యార్థులకు సూచించారు. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య పశ్చిమాసియాలో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో ఇంధన సరఫరాకు తీవ్ర ఆంటకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి పైవిధంగా మాట్లాడారు.

### పసిడి, వెండి, ప్లాటినం

# వస్తువుల దిగుమతిపై ఆంక్షలు

వివిధ దేశాలతో మనదేశానికి కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ) దుర్వినియోగాన్ని నిరోధించే లక్ష్యంతో బంగారం, వెండి, ప్లాటినంతో చేసిన అన్ని రకాల వస్తువుల దిగుమతులపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ముందస్తు ఒప్పందాలు, ఉపసంహరించుకోలేని లెటర్ ఆఫ్ క్రెడిట్, ముందస్తు చెల్లింపులు, షిప్‌మెంట్ లేదా ఇతర హామీలతో సంబంధం లేకుండా ఈ ఆంక్షలు వర్తిస్తాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) పేర్కొంది. దీని ప్రకారం ట్రాన్సిషనల్ ఏర్పాట్ల ప్రయోజనం అందుబాటులో ఉండదు. చాప్టర్ 71 కింద ఉన్న వస్తువుల దిగుమతి విధానం, షరతులు తక్షణమే అమల్లోకి వచ్చేలా సవరించినట్లు డీజీఎఫ్‌టీ వెల్లడించింది. ఈ చాప్టర్‌లో సహజ, కల్చర్డ్ ముత్యాలు, విలువైన లోహాలు, విలువైన లోహపు పూత పూసిన లోహాలు, వస్తువులు, ఇమిటేషన్ ఆభరణాలు, నాణేలు ఉన్నాయి.






# సమీర్ రిజ్వీ హాఫ్ సెంచరీ..

### ఢిల్లీ విజయం






ఢిల్లీ : ఐపీఎల్–19లో భాగంగా ముంబయితో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 163 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సమీర్ రిజ్వీ 90 (51 బంతుల్లో ఏడు సిక్సులు, ఏడు ఫోర్లు) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. నిశాంక 44, మిల్లర్ 21లి పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో దీపక్ చాహర్, శాంట్నర్, బాష్ తలో వికెట్ తీశారు. దిల్లీకి ఇది వరుసగా రెండో విజయం. 163 పరుగుల ఛేదనలో భాగంగా తొలి ఓవర్‌లోనే కేఎల్ రాహుల్ (1) రూపంలో దిల్లీ తొలి వికెట్ కోల్పోయింది. రెండో ఓవర్‌లో నీతీశ్ రాణా (0) రనౌటయ్యాడు. ఆ తర్వాత నిశాంక, సమీర్ రిజ్వీ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. 44 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద నిశాంక ఔటయినప్పటికీ.. రిజ్వీ దూకుడుగా ఆడాడు. 11, 12వ ఓవర్‌లలో వరుస సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. సిక్స్ కొట్టి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌లోనూ రిజ్వీ హాఫ్ సెంచరీ చేయడం గమనార్హం. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (51) టాప్ స్కోరర్. రోహిత్ శర్మ 35, నమన్ 28, శాంట్నర్ 18లి పరుగులు చేశారు. ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీయగా, ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రాజ్, నటరాజన్‌లకు చెరో వికెట్ లభించింది. ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. అతడి స్థానంలో సూర్య సారథ్యం వహించాడు.

## ఉత్కంఠ పోరులో

# రాజస్థాన్‌దే విజయం

అహ్మదాబాద్: ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆ జట్టు ఆరు పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 6 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. ఈ లక్ష్యఛేదనలో గుజరాత్ 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులే చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (73; 44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులు) రాణించాడు. జోస్ బట్లర్ (26), రషీద్ ఖాన్ (24), కగిసో రబాడ (23) పరుగులు చేశారు. గుజరాత్ విజయానికి చివరి ఓవర్‌లో 11 పరుగులు అవసరం కాగా.. ఒక వికెట్ కోల్పోయి 4 పరుగులే చేసింది. రాజస్థాన్ బౌలర్లలో రవి బిష్ణోయ్ (4/41) అదరగొట్టాడు. నంద్రీ బర్గర్, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే తలో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో ధ్రువ్ జురెల్ (75; 42 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులు), యశస్వి జైస్వాల్ (55; 36 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. వైభవ్ సూర్యవంశీ (31; 18 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ (8), హెట్‌మయర్ (18) బ్యాటింగ్‌లో విఫలయ్యారు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 2, అశోక్ శర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్, మహ్మద్ సిరాజ్ తలో వికెట్ తీశారు.







## ఎల్‌పీజీ అనవసర బుకింగ్‌లు వద్దు

**దిల్లీ:** భౌగోళిక – రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో అవరోధాలు ఏర్పడుతున్నా.. మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) సరఫరా స్థిరంగా, అవసరాలకు సరిపడా ఉందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) శుక్రవారం తెలిపింది. దేశీయంగా గ్యాస్ సరఫరాకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రారంభం కావడానికి ముందు స్థాయిలోనే, ఇప్పుడు కూడా రోజూ సుమారు 28 లక్షల ఎల్‌పీజీ సిలిండర్లను ఇళ్లకు సరఫరా చేస్తున్నామని స్పష్టం చేసింది. దాదాపు 87% రీఫిల్ బుకింగ్‌లు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయని, పంపిణీలో పారదర్శకత కోసం ఓటీపీ ఆధారిత ధ్రువీకరణ విధానాన్ని (డీఏసీ ఓటీపీ) అనుసరిస్తున్నట్లు ఐఓసీ వివరించింది. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు ఐఓసీ వెల్లడించింది. కొందరు ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు సోషల్ మీడియా, వినియోగదారుల ఫిర్యాదుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని, బ్లాక్ మార్కెట్, నిల్వలను అరికట్టడానికి ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఐఓసీ తెలిపింది. అక్రమాలకు పాల్పడుతున్న 141 మంది డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు తీసుకున్నామని, ఇందులో అయిదుగురిని సస్పెండ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర చమురు సంస్థల సమన్వయంతో దేశవ్యాప్తంగా 68,000 దాడులు నిర్వహించి, 855 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 48,000కి పైగా సిలిండర్లను సీజ్ చేసినట్లు పేర్కొంది. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, కాబట్టి వినియోగదారులు ఆందోళనతో ముందస్తు బుకింగ్‌లు చేయవద్దని, సిలిండర్లను అనవసరంగా నిల్వ ఉంచుకోవద్దని ఐఓసీ కోరింది. గ్యాస్ ఏజెన్సీల వద్దకు చేరొద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించింది. సరఫరాలో పారదర్శకతను కొనసాగిస్తూ, అక్రమాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఐఓసీ పునరుద్ఘాటించింది.




### క్రెడిట్ రిపోర్ట్‌ను రెగ్యులర్‌గా

## ఎందుకు పర్యవేక్షించాలి?

ప్రతి ఒక్కరూ తమ శారీరక ఆరోగ్యంలానే, వారి వ్యక్తిగత ఆర్థిక ఆరోగ్యాన్ని కూడా గమనిస్తూ ఉండాలి. ప్రస్తుతం సులభంగా యాక్సెస్ చేయగలిగే పరిస్థితులు ఉన్నప్పటికీ, చాలా మంది తమ క్రెడిట్ రిపోర్ట్‌లను తనిఖీ చేయడానికి నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇది ఆర్థిక స్థిరత్వానికి అత్యవసరమైన క్రెడిట్ అవగాహనలో ఉన్న అంతరాన్ని ఎత్తి చూపుతోంది. మంచి ఆర్థిక స్థితిని కాపాడుకోవడానికి మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ రోజూ కాకపోయినా, కనీసం మూడు నెలలకు ఒకసారి లేదా సంవత్సరానికి రెండు సార్లు అయినా తమ క్రెడిట్ రిపోర్ట్‌ను పర్యవేక్షించాలి. ఇలా చేయాల్సిన అవసరం ఏంటి? ఇది ఎందుకు అంత ముఖ్యమో ఇప్పుడు తెలుసుకుందాం..

### క్రెడిట్ రిపోర్ట్

క్రెడిట్ రిపోర్ట్.. మీ క్రెడిట్ చరిత్రకు సంబంధించిన వివరణాత్మక రికార్డు. ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్ వంటి క్రెడిట్ బ్యూరోలు నిర్వహిస్తున్నాయి. ఇందులో మీకు సంబంధించిన కీలక ఆర్థిక సమాచారముంటుంది. మీ క్రెడిట్ ఖాతాలు (క్రెడిట్ కార్డులు, రుణాలు), చెల్లింపుల చరిత్ర, చెల్లించాల్సిన బకాయిలు, క్రెడిట్ వినియోగం, క్రెడిట్ విచారణలు, డిఫాల్ట్‌లు లేదా సెటిల్‌మెంట్లు మొదలైనవి ఉంటాయి. కాబట్టి, క్రెడిట్ రిపోర్టును తనిఖీ చేయడం వల్ల మీ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన లోటుపాట్లను, మీకు సంబంధించిన ఆర్థిక విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవచ్చు.

### బ్యాంకు రుణాలు

సుమారు 60 కోట్లకు పైగా భారతీయులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో బ్యాంకుల వద్ద రుణం తీసుకున్నవారేనని గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, రుణం తిరస్కారానికి గురవ్వడం లేదా తక్కువ క్రెడిట్ స్కోరు కారణంగా సరైన నిబంధనలు ఉండకపోవడం వంటి ఏదైనా సమస్య ఎదురయ్యే వరకు మనలో చాలా మందికి తనిఖీ చేయాల్సిన అవసరం అనిపించదు. కానీ, మీరు ఆర్థికంగా చురుకుగా ఉండి, డబ్బు విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తుంటే, మీ ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేసే ప్రతి అంశం గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. కాబట్టి, మీకు మెరుగైన క్రెడిట్ రిపోర్టు అత్యంత కీలకమైంది.

### ఎందుకు ముఖ్యం?

మీ క్రెడిట్ రిపోర్టు కేవలం బ్యాంకులకు ఉపయోగపడే ఒక సాధనం మాత్రమే కాదు. రానురాను, దీన్ని ఉద్యోగ నియామకాలలో, ముఖ్యమైన ధ్రువీకరణ తనిఖీల్లో మీ ఆర్థిక విశ్వసనీయతను అంచనా వేయడానికి వివాహ, డేటింగ్ ప్లాట్‌ఫాంలలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. శారీరక ఆరోగ్యానికి మీ అడుగులను లేదా హృదయ స్పందన రేటును గమనించడం ఎంత ముఖ్యమో.. మీ ఆర్థిక ఆరోగ్యానికి ఇది కూడా అంతే ముఖ్యం. క్రెడిట్ రిపోర్ట్.. మీ క్రెడిట్ ప్రయాణానికి సంబంధించిన అనేక విషయాలను తెలియజేస్తుంది. ఇందులో మీ క్రెడిట్ స్కోరు చాలా కీలకమైంది. ఇది 300 నుంచి 900 వరకు ఉండే 3 అంకెల సంఖ్య (స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే రుణం పొందే అవకాశాలు అంత ఎక్కువ) మీ మొత్తం క్రెడిట్ ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తుంది. మీ క్రెడిట్ రిపోర్టు, తప్పుగా నమోదు అయిన రుణాలు లేదా డిఫాల్ట్ వంటి ప్రమాద సంకేతాల గురించి మిమ్మల్ని హెచ్చరిస్తుంది. మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వల్ల మీకు తెలియని అనధికార ఖాతాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలను మీరు తెలుసుకోవచ్చు. దీనివల్ల వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. కొన్నిసార్లు మీ క్రెడిట్ రిపోర్టులోని సమాచార లోపం/అసంపూర్ణత కారణంగా క్రెడిట్ స్కోరు తక్కువగా ఉండొచ్చు. ఒకవేళ అదే జరిగితే, దాన్ని సరిచేయడానికి వెంటనే సంబంధిత క్రెడిట్ బ్యూరోకు, మీ బ్యాంకుకు తెలియజేయవలసి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా, మెరుగైన క్రెడిట్ రిపోర్టు భవిష్యత్తులో అనుకూలమైన నిబంధనలతో రుణాలను సులభంగా పొందేలా చేస్తుంది.

జనం వార్త



## దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.

## 10న విడుదలవుతున్న డెకాయిట్



అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

# రాముడు, పరశురాముడు..
# రెండూ రణ్‌బీర్ కపూరే

### ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు. ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ



రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

## అభిమానుల హార్ట్ బీట్ పెంచుతున్న నభా నటేష్

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా వేగంగా మంచి గుర్తింపును సంపాదించుకున్న యువ నటీమణులలో నభా నటేష్ ఒకరు. ఈ యువ హీరోయిన్‌కు ఇస్మార్ట్ శంకర్ చిత్రం ద్వారా మొదటి పెద్ద విజయం దక్కింది. ఆ సినిమా సక్సెస్‌తో వరుసగా ఈమెకు అవకాశాలు దక్కడం ప్రారంభమైంది. అలాంటి సమయంలోనే ఈమెకు రోడ్ యాక్సిడెంట్ జరగడంతో కొంతకాలం పాటు బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. దాంతో సినిమాలకు కొంతకాలం దూరంగా ఉన్న ఈ నటి, మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి కెరీర్‌ను జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తోంది. ప్రస్తుతం ఈమె స్వయంభు, నాగబంధం అనే రెండు భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ రెండు చిత్రాలు విజయాలు సాధిస్తే, ఈమె స్టార్ హీరోయిన్ స్థాయికి చేరే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సినిమాల్లో మాదిరిగానే ఈమె సోషల్ మీడియాలో కూడా తన అందాలతో అభిమానులను ఆకట్టుకుంటూ వస్తుంది. తాజాగా ఈమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అందులో ఈ యువ నటి లైట్ బ్లాక్ అండ్ రెడ్ కలర్ కాంబినేషన్‌లో ఎంబ్రాయిడరీ కలిగిన పలుచటి శారీ ధరించి, దానికి తగిన స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో స్టైలిష్‌గా కనిపించింది. ఈ ఫోటోలలో ఒక చేతికి బ్లాక్ బ్యాంగిల్స్ వేసుకొని, తన కురులను ఆకర్షణీయంగా ముందుకు వేసి నవ్వుతూ సైడ్ మరియు ఫ్రంట్ యాంగిల్స్‌లో స్టిల్స్ ఇచ్చింది. ఈ లుక్‌లో ఈ బ్యూటీ చాలా గార్జియస్‌గా కనిపించడంతో, ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.







## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

### క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు

'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## 'బైకర్'పై నాగార్జున ప్రశంసలు



హైదరాబాద్: శర్వానంద్ హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'బైకర్'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంతటా మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలో చిత్రబృందాన్ని హీరో నాగార్జున ప్రశంసించారు. సినిమా బాగుందన్నారు. "కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలను అందంగా ఆవిష్కరించిన చిత్రం 'బైకర్'. రేసింగ్ సన్నివేశాలు, క్లైమాక్స్ ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారు. సాంకేతికంగా ఉన్నతంగా ఉంది. మనసుని హత్తుకునే ఇలాంటి కథాంశాన్ని ఇంత పరిణతితో రూపొందించిన దర్శకుడు అభిలాష్ మా అన్నపూర్ణ ఫిల్మ్ కాలేజ్ విద్యార్థి అని తెలిసి గర్వపడుతున్నా. టీమ్ అందరికీ ఇవే నా అభినందనలు" అని నాగార్జున పోస్ట్ పెట్టారు. నాగార్జున పోస్ట్‌పై దర్శకుడు అభిలాష్ ఆనందం వ్యక్తం చేశాడు. తన సంతోషాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. "థాంక్యూ సర్. మీ మాటలు ఎంతో విలువైనవి. అన్నపూర్ణ ఫిల్మ్ అండ్ మీడియా కాలేజీ స్టూడెంట్‌గా మీ నుంచి ఇలాంటి ప్రశంసలు అందుకోవడం ప్రత్యేకంగా ఉంది. మా సినిమాలోని అనుబంధాలు, భావోద్వేగాలు, టెక్నికల్ అంశాలు మీకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. నేను మరెన్నో విషయాలు నేర్చుకోవడానికి, అద్భుతమైన కథలను రూపొందించడానికి మీ మాటలు స్ఫూర్తి నింపాయి" అని పేర్కొన్నారు. భారతీయ తొలి మోటోక్రాస్ రేసింగ్ సినిమాగా 'బైకర్' విడుదలైంది. రేసర్‌గా యువ కథానాయకుడు శర్వానంద్ నటించారు. ఆయనకు జంటగా మాళవిక నాయర్ మెరిశారు. సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com